క్లుప్తంగా

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

చాదర్‌ఘాట్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 13న జరగనున్న నేపథ్యంలో మలక్‌పేట సర్కిల్‌-6 ఎన్నికల అధికారి, డిప్యూటీ కమిషనర్ జయంత్ శనివారం మూసారాంబాగ్‌లోని ఎన్నికల బూత్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మలక్‌పేటలో మాట్లాడుతూ... ఓటింగ్‌రూమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. శనివారం సాయంత్రంలోగా ఎన్నికల సిబ్బంది సెంటర్‌కు చేరుకుంటారని తెలిపారు. మూసారాంబాగ్‌లోని బ్రిలియంట్ స్కూల్‌లో పోలింగ్ బూత్ ఏర్పాట్లు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్కిల్‌-6 మలక్‌పేట నియోజకవర్గంలో 326 ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఓటింగ్ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద అన్ని ఏర్పాట్లతో పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం



సాక్షి, సిటీబ్యూరో: చైతన్యపురి డివిజన్ విద్యుత్ నగర్‌లో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ఆర్.శోభారాణి, సభ్యులు కళ్యాణి, ఇందిర, వీణ, సరిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభకు పదును

- ఆకట్టుకున్న సైన్స్ అండ్ సోషల్ ఎక్స్‌పోలు
- సరికొత్త అంశాలతో సత్తాచాటిన విద్యార్థులు
- పాఠశాలల్లో సైన్స్‌ఫెయిర్‌లు
- సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల సందడి



వైజ్ఞానిక ప్రదర్శనలో మెగాసిటీ స్కూల్ విద్యార్థులు

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ శాలివాహననగర్‌లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ అండ్ సోషల్ ఎక్స్‌పో-2023 నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఇమ్మానియల్ మణిరాజ్ ఎక్స్‌పోను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపాలన్నారు. ఇలాంటి ఎక్స్‌పోలు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఎక్స్‌పోలో జంక్‌ఫుడ్, రెయిన్ వాటర్, హార్వెస్టింగ్, సీడ్ మొలకెత్తే మొక్కలు, ఫారెస్ట్-ఎకో-సిస్టమ్, మెరైన్ ఎకోసిస్టమ్, సోలార్ సిస్టమ్ మోడల్స్ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు రామకృష్ణ, రూపా లావణ్య, రూపేష్, అజిత, ఊర్మిళ, సంగీత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'మెగాసిటీ'లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని మెగాసిటీ పాఠశాలలో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది. గణితం, భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలకు సంబంధించిన పలు ప్రయోగాలను విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. పరిశోధనా రంగంలో విద్యార్థులు దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ వాసు, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ త్రివేణి ఉన్నత పాఠశాలలో...

సైదాబాద్: విద్యార్థులకు చిన్ననాటి నుంచి కళాత్మక నైపుణ్యం పెంపొందేలా ఉపాధ్యాయులతో తర్ఫీదును ఇప్పిస్తున్నామని శ్రీ త్రివేణి ఉన్నత పాఠశాల డైరెక్టర్ కె.గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం చంపాపేటలోని పాఠశాలలో ఉడాన్ ఎడ్యుకేషనల్ ఫెస్ట్-2023 నిర్వహించారు. నర్సరీ నుంచి రెండవ తరగతి చదువుతున్న చిన్నారులు గడచిన విద్యా సంవత్సరంలో తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను చార్టులు, మోడల్స్, నాటకాల రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పండ్లు, కూరగాయల ఉపయోగాలు, హెల్తీఫుడ్ జంక్‌ఫుడ్ మధ్య తేడాలు, నేషనల్ సింబల్స్, స్పెల్ బీ, పవర్ పాయింట్ ప్రెజంటేషన్, బతుకమ్మల ప్రదర్శనలు హైలెట్‌గా నిలిచాయి. ఫెస్ట్‌లో పాల్గొన్న చిన్నారులకు గోవర్ధన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి: సినీ నటి శ్రీలలిత

లింగోజిగూడ: విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తే వారిలో దాగిన నైపుణ్యాని వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని సినీ నటి శ్రీలలిత అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గ్రీన్ పార్క్ కాలనీలోని విజ్ఞాన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సినీ నటి శ్రీలలిత, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ విద్యార్థులు తయారు చేసిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ కరస్పాండెంట్ భారతి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇంచార్జ్ శ్రీలత, మాధవి, కందికంటి పండరినాథ్ పాల్గొన్నారు.



శాలివాహననగర్‌లో ప్రదర్శనను తిలకిస్తున్న సెయింట్ థామస్ స్కూల్ ప్రిన్సిపాల్



వైజ్ఞానిక అంశాలను పరిశీలిస్తున్న సినీ నటి శ్రీలలిత



సాంస్కృతిక కార్యక్రమంలో శ్రీత్రివేణి స్కూల్ విద్యార్థులు

ఎల్‌బీనగర్ ప్రజలకు సీఎం ఇచ్చిన వరం టిమ్స్

- ప్రతిపక్షాలు సద్విమర్శలు చేస్తూ అభివృద్ధికి సహకరించాలి
- ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి
- టిమ్స్ సెల్లార్ నిర్మాణ పనులకు దేవిరెడ్డి పూజలు



టిమ్స్ సెల్లార్ పనులకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: ఎల్‌బీనగర్ ప్రజానీకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మరో వరం టిమ్స్ అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో నిర్మిస్తున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల్లో భాగంగా సెల్లార్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ రూ. 1200 కోట్ల వ్యయంతో 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని కానుకగా ఇచ్చారన్నారు. ఇది భారత దేశంలో ఎత్తైన ఆస్పత్రి భవనమన్నారు. గ్రౌండ్ ప్లస్ 26 అంతస్తులు ఇప్పటివరకు దేశంలో ఎక్కడా ఇంత పెద్ద హాస్పిటల్ లేదన్నారు. గతంలో తాను ఎల్‌బీనగర్ రూపురేఖలు మారుస్తానని చెప్పానని.. దానికి అనుగుణంగా హాస్పిటల్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌ను తరలిస్తామని ఇచ్చిన హామీని ఇప్పుడు నిలబెట్టుకున్నామన్నారు. రూ. 1200 కోట్ల వ్యయంతో హాస్పిటల్ నిర్మాణమంటే ఆశామాషీ కాదన్నారు. ఎస్టిమేషన్ వేసి, టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌లను ఎంపిక చేసేందుకే దాదాపు ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పడుతుందన్నారు. ఈ విషయాలన్నీ తెలిసే ప్రతిపక్ష నాయకులు కావాలని పనులు ప్రారంభం కాలేదని, ప్రజలను ఎమ్మెల్యే మోసం చేస్తున్నాడని తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా తాను నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాన్నారు. నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇకనైనా ప్రతిపక్షాలు తమ గురుతర బాధ్యతను గుర్తెరిగి సద్విమర్శలు చేస్తూ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. బీఆర్‌ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

నాగోలు: సమాచార హక్కు సలహా, సహాయ రక్షణ సమితి, లైఫ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎల్‌బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీలోని సిరీస్ రోడ్‌లోని లైఫ్ ఫౌండేషన్‌లో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు, ఉచితంగా ఆర్‌టీఐ పుస్తకాలు అందజేయనున్నట్లు లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పప్పుల సుధాకర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు ద్వారా దరఖాస్తు చేసుకొని సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే హక్కు ఉందన్నారు. సమాచార హక్కు సలహా, సహాయ-రక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ రుషికేశ్వర్ రాజు శిక్షణ తరగతులను నిర్వహిస్తారన్నారు. శిక్షణ తరగతులను ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారు సమాచార హక్కు చట్టంపై కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాలలోని ప్రజా సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కిరణ్ కుమార్, శివకుమార్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి



మరమ్మతులను పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

లింగోజిగూడ: కాలనీలు, బస్తీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను శాశ్వత ప్రాతిపదిక పరిష్కరించేందుకు కృషి చేస్తానని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. వివేకానంద నగర్‌లో నిత్యం డ్రైనేజీల నుంచి మురుగు రోడ్డుపై ప్రవహిస్తూ తీవ్ర ఇబ్బందులను కల్గిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు. శాశ్వత పరిష్కారం కోసం ఫుల్ త్రూ పరికరంతో చేపట్టిన పనులను శనివారం నర్సింహారెడ్డి పరిశీలించారు.

ఉనికి కోసమే ఫ్లైఓవర్ ప్రారంభంపై కాంగ్రెస్ రాద్ధాంతం: బీఆర్‌ఎస్

లింగోజిగూడ: కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకే ఎల్‌బీనగర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంపై రాద్ధాంతం చేస్తున్నారని బీఆర్‌ఎస్ లింగోజిగూడ డివిజన్ నాయకులు ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఫ్లై ఓవర్ ప్రారంభంపై కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేపై ఆరోపణాలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం బీఆర్‌ఎస్ నేత పల్లకాడి రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ మాల్ మైసమ్మ ఆలయం వద్ద రాజశేఖర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫ్లై ఓవర్ మరమ్మతుల కారణంగా ప్రారంభంలో కొంత ఆలస్యం అవుతోందన్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు రాద్ధాంతం చేసి ఏమి సాధించాలనుకుంటున్నారో అర్థం కావటం లేదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని.. ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బోడ రమణగౌడ్, తిలక్‌రావు, అల్లి భాస్కర్ యాదవ్, ఆశిష్ యాదవ్, జయంత్, పాశం శ్రీధర్, సాయి, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం



ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్-2లో శనివారం స్పందన మహిళ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఘనంగా సన్మానించారు. శ్రీ రేణుక రాజేశ్వరీ శక్తిపీఠం పంతులు నవీన్ శర్మ, కాలనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, స్పందన మహిళ మండలి అధ్యక్షురాలు ప్రవీణ, సభ్యులు జ్యోతి, పద్మ, రాణి, రాజేశ్వరి, సుమతి, ఆదిలక్ష్మి, సంధ్య, సంతోషి, రమాదేవి పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి

నాగోలు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట, ఎంఎన్‌జే రీజనల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కొత్తపేట కమర్షియల్ టాక్స్ కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ స్కూల్‌లో శనివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కేన్సర్‌పై అవగాహన సదస్సు, మహిళలకు ఫ్రీ చెకప్ క్యాంప్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మురళీధర్‌రావు, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెడ్ హిల్స్ డాక్టర్ జయలత, డైరెక్టర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఆమిన్, డెంటల్ డాక్టర్ పూజిత, క్యాంప్ కో ఆర్డినేటర్ ఎస్.సర్వేశ్వర్ ప్రసాద్, జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్‌ఓ నీలిమ, నాయకులు పుటం పురుషోత్తం రావు, లైయన్స్ క్లబ్ కొత్తపేట అధ్యక్షుడు లయన్ డాక్టర్ బి.విజయరంగా, లయన్ రమాదేవి, జిల్లా సెక్రటరీ లయన్ జయ మోహన్, జిల్లా చైర్మన్ సైకం రేణుకారెడ్డి, విజయారెడ్డి, మనవి అనురాధ, శశికళ, డాక్టర్ ఇందిరాప్రియదర్శిని, కొట్టం జంగయ్య యాదవ్, పాఠశాల చైర్మన్ జితేంద్రాదేవి పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

చంపాపేట: విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా ఇష్టంతో చదివితే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించవచ్చని రిటైర్డ్ ఎంఈఓ నారాయణరెడ్డి సూచించారు. శనివారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీ సరస్వతీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ లెక్కల కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ లలితారెడ్డితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదవాల్సిన పాఠ్యాంశాలను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పాఠ్యాంశంపై పట్టు సాధిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పరీక్షలలో విద్యార్థులు సమయ పాలన పాటిస్తూ ముందుగా వచ్చిన సమాధానాలను రాసి తరువాత రాని సమాధానాల కోసం ప్రయత్నించాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహా, బీనా, అవీనా, గీతాంజలి, అనిత తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాను అరికట్టండి



నీరు కలుషితం అవుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: తాగు నీటి డ్రైనేజీ నీరు కలవకుండా జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. మోహన్ నగర్ బస్తీలో నల్లాల్లో సరఫరా అవుతున్న నీటిలో మురుగు నీరు కలుస్తోందని బస్తీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కార్పొరేటర్ శనివారం మోహన్‌నగర్ బస్తీలో పర్యటించారు. బస్తీలో మంచి నీటిలో డ్రైనేజీ నీళ్లు కలవడంతో దాని పరిష్కారం కోసం మంచి నీటి పైప్‌లైన్ తవ్వి 20 రోజులు గడుస్తున్నా పనులు పూర్తి చేయడం లేదు దాని ద్వారా కాలనీ ప్రజలు నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు కార్పొరేటర్‌కు తెలియజేశారు. స్పందించిన కార్పొరేటర్ పవన్‌కుమార్ జలమండలి అధికారులు సత్యనారాయణ, సూపర్‌వైజర్ ఆరిఫ్, దయాకర్‌ను పిలిపించి సమస్యను వివరించారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని అప్పటి వరకు నీటి ట్యాంకులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. బస్తీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తనను సంప్రదించాలని ఆయన కోరారు.

బండి సంజయ్‌పై పలువురి ఫిర్యాదు



చైతన్యపురి పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న పాండుగౌడ్



సైదాబాద్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న స్వర్ణలతారెడ్డి



ఎన్టీఆర్‌నగర్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం...

నాగోలు: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్‌వీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గుండుమల్ల పాండుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాండు గౌడ్ మాట్లాడుతూ... ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితను కించ పరిచేలా మట్లాడి యావత్ మహిళల ఆత్మ గౌరవం దెబ్బతినేలా చేశారన్నారు. బీఆర్‌ఎస్‌వీ నాయకులు భాస్కర్, కిరణ్, చారి, వంశీ, భరత్ పాల్గొన్నారు.

సైదాబాద్ పీఎస్‌లో స్వర్ణలతారెడ్డి ఫిర్యాదు

సైదాబాద్: ఎమ్మెల్సీకవితపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి డిమాండ్ చేశారు. సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సుబ్బిరామిరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్ సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

దిల్‌సుఖ్‌నగర్: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ... బండి సంజయ్ మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రంలో ఎక్కడా తిరుగనీయమని హెచ్చరించారు. అనంతరం చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బీరెల్లి వెంకట్ రెడ్డి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, అల్లావుద్దీన్ పటేల్, దుబ్బాక శేఖర్, మామ షఫీ, జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, వాసిద్ పటేల్, నవీన్ గౌడ్ ,రవీందర్, పబ్బు శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు ఊర్మిళారెడ్డి, అనురాధ, మరం సుజాత, కౌసల్య, యాదమ్మ, మునెమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ పీఎస్‌లో...

నాగోలు: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకురాలు రంగేశ్వరి నాయుడు ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డికి ఫిర్యాదు చేశారు. సువర్ణారెడ్డి, రమాదేవి, జయశ్రీ, నాగలక్ష్మి, రజిని, లక్ష్మి, సరోజ పాల్గొన్నారు.

నందనవనం కాలనీలో...

హస్తినాపురం: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను నందనవనం కాలనీలో కార్పొరేటర్ సుజాతనాయక్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, కంచర్ల శివారెడ్డి, గోపీరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డిమాల కృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు విజయ్, భిక్షపతిచారి, శశి, గోపీమధు, విష్ణుగౌడ్, శ్రీరాములు గౌడ్, రోహిత్‌రెడ్డి, శ్రీనునాయక్ సంగిపేట్ నరేశ్, చందునాయక్, యాదగిరి, మేడి యాదగిరి, కృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.